పత్రికాప్రకటన                                        కాకినాడ, నవంబర్ 16, 2018.

జిల్లాలో వరికోతలు ప్రారంభమైనందున రైతులకు మేలు జరిగే విధంగా పిపిసి కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొన్న ధాన్యమును రైసు మిల్లర్స్ బ్యాంకు గ్యారంటీ ఇచ్చి తీసుకోవాలని జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున కోరారు.

శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ విధాన గౌతమి సమావేశపు హాలులో పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ రైతుల నుండి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయట మరియు కస్టమ్, మిల్లింగు బియ్యం డెలివరీ అంశంపై ఖరీఫ్ 2018-19 సమీక్షా సమావేశంలో జాయింట్ కలక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో 294 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ధాన్యంనకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయుటకు చర్యలు చేపట్టడం జరిగిందని రైసు మిల్లర్స్ సహకరించాలని కోరారు. జిల్లాలో వరికోతలు 16 మండలాల్లో ప్రారభించారని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొత్తగా ప్రవేశ పెట్టిన ట్యాబ్ విధానం ద్వారా సంబంధిత ఏజెన్సీలు ధాన్యం కొనుగోలు చేయాలని జెసి సూచించారు. ప్రభుత్వం ఎమ్ఓయులలో విధించిన నిబంధనలు చాలా వరకు సడలించారని జెసి తెలిపారు. పిపిసి కేంద్రాల్లో ట్యాబ్, హెండ్ రైడ్ ఫోన్ల ద్వారా త్వరితగతిన నమోదు చేయడం జరుగుతుందన్నారు.

రైసు మిల్లర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ అంబటి రామకృష్ణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎమ్ఓయులలో జిఎస్టి చెల్లిస్తేనే మిల్లర్స్‌కు రావాల్సిన బిల్లులు చెల్లింపు జరుగుతుందని తెలుపగా, జిఎస్టి ప్రభుత్వానికి చెల్లించాలని గతంలో చెల్లించినట్టే ఈ సంవత్సరం కూడా చెల్లించాలని బిల్లులు చెల్లింపు విషయంలో ఏవిధమైన ఇబ్బంది రాదని జాయింట్ కలక్టరు వివరించారు.

15 రోజుల్లోపు సిఎమ్ఆర్ బియ్యం డెలివరీ చేయలేని పక్షంలో తీసుకునే చర్యల నుంచి మినహాయిపు ఇవ్వాలని కోరగా, ఈ నియమం మినహయించడమైనదని, సంబంధిత కస్టోడియన్ అధికారులు వచ్చినప్పుడు ధాన్యం లేదా బియ్యం నిల్వలు చూపించాలని జెసి తెలిపారు. బ్యాంకు గ్యారంటీ ఆరు నెలలకు ఇవ్వడం గురించి సడలించాలని రైసు మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోరగా జిల్లాలో బ్యాంకు గ్యారంటీ విషయమై గత సీజన్లలో సమస్య రాలేదని ఈ విషయమై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్‌ను సంప్రదిస్తామని జెసి తెలిపారు. హేండ్లింగ్ చార్జీస్, తూకం చార్జీలు పెంచి ఇవ్వాలని సంబంధిత ప్రెసిడెంట్, మిల్లర్స్ జెసిని కోరగా హేండ్లింగ్ చార్జీస్ లో పెంపుదల విషయమై సివిల్ సప్లయిస్ కమీషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని జాయింట్ కలక్టరు మల్లిఖార్జున తెలిపారు. జిల్లాలో 9.45 లక్షలు ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామని లక్ష్యాల సాధనకు సంబంధిత ఏజన్సీలు, పౌర సరఫరా శాఖ అధికార్లు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు. ప్రతి సీజన్‌లో ధాన్యం కొనుగోలు మరియు కస్టమ్ మిల్లింగు రైసు వసూళ్ల విషయంలో జిల్లా మొదటి, రెండవ స్థానాల్లో ఉంటుందని అందుకు రైసు మిల్లర్స్ సహకరిస్తున్నారని జాయింట్ కలక్టరు తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో రైసు మిల్లర్స్ సహకరించాలని మిల్లర్స్ సమస్యల విషయమై జిల్లా యంత్రాంగం సహకారమిస్తుందని జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున తెలిపారు.

ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ శాఖ జనరల్ మేనేజర్ ఎన్.విజయకుమారి, డిఎమ్ ఈ.ఎన్.జయరాములు, డిఎస్ఓ పి.ప్రసాదరావు, జిల్లా కోపరేటివ్ అధికారి డి.పాండురంగారావు, రైసు మిల్లర్స్, ధాన్యం కొనుగోలు ఏజన్సీలు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)